ప్రభాత తెలుగు దినపత్రిక jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

jayabherinews

07-07-2024
ఆదివారం
మల్కాజిగిరి

సంపుటి : 01 | సంచిక : 313 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..

ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం

అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత

jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889

## 23న కేంద్ర బడ్జెట్



✍ జయభేరి, న్యూఢిల్లీ, జూలై 6:

ఈ నెల 23న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. ఈ నెల 22 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లోనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ని ప్రవేశ పెట్టనున్నారు.

## రిషి సునాక్ ఫేర్ వెల్ స్పీచ్



✍ జయభేరి, లండన్, జూలై 6:

బ్రిటన్ ప్రధాని పదవి నుంచి రిషి సునాక్ తప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు. దేశం కోసం ఎంతో చేశానని, ప్రజలు ప్రభుత్వ మార్పుని కోరుకున్నారని వెల్లడించారు. తనపై దేశ ప్రజలు ఎంత కోపంగా ఉన్నారో ఈ ఫలితాల ద్వారా అర్థమైందని చెప్పారు. ఈ సమయంలో రిషి సునాక్ వెనకే నిలబడ్డారు ఆయన సతీమణి అక్షతా మూర్తి. రిషి సునాక్ స్పీచ్‌తో పాటు అక్షతా మూర్తి వేసుకున్న డ్రెస్ కూడా వైరల్ అవుతోంది. డ్రెస్ కలర్ నుంచి డిజైన్ వరకూ సోషల్ మీడియాలో పెద్ద డిస్కషనే జరుగుతోంది. కొందరైతే ఈ డ్రెస్ కాస్ట్ గురించీ పోస్ట్‌లు పెట్టారు. ఒక్కొక్కరూ ఒక్కో విధంగా సెటైర్లు వేశారు. "ఆమె డ్రెస్‌ని జాగ్రత్తగా పరిశీలిస్తే ఓ విమానం కనిపిస్తుంది. అది కాలిఫోర్నియా వెళ్తోంది" అంటూ ఓ నెటిజన్ కామెంట్ చేశాడు. అంతే కాదు. ఆమె డ్రెస్ QR కోడ్‌లా ఉందని మరి కొందరు ఫన్నీగా కామెంట్స్ చేశారు. ఇక ఈ డ్రెస్ ధర 395 పౌండ్లు. అంటే మన కరెన్సీలో రూ.42 వేలు. యూకే ప్రధాని బాధ్యతలు చేపట్టిన తొలి సంపన్నుడిగా రికార్డు సృష్టించారు రిషి సునాక్. ఆయన భార్య అక్షతా మూర్తి ఇన్ఫోసిస్ ఫౌండర్ నారాయణ మూర్తి కూతురు. యూకేలో ఈ ఇద్దరికీ విలాసవంతమైన భవనాలున్నాయి. రిషి సునాక్ ఫేర్‌వెల్ స్పీచ్ ఇస్తుండగా వెనకాల చేతిలో గొడుగుతో నిలబడ్డారు అక్షతా మూర్తి. ఆ గొడుగు గురించి కూడా నెటిజన్లు రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు.



ఏపీ సీఎం చంద్రబాబు – తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ శనివారం సాయంత్రం ప్రజాభవన్ లో భేటీ అయ్యారు. ఏపీ ప్రభుత్వం మారి పాతిక రోజులైంది. చంద్రబాబు రేవంత్ కు ఉన్న సంబంధాల దృష్ట్యా అయితే ఇన్ని రోజులు సమయం అన్నది ఎక్కువే అనుకోవాలి. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి.. ఇప్పటి ఆంధ్ర సీఎం చంద్రబాబు పార్టీ నుంచి వచ్చిన వ్యక్తే. ఆ పార్టీకి తెలంగాణలో ముఖ్యమైన ఫేస్ గా నిలబడ్డ మనిషి. మారిన రాజకీయ పరిణామాల్లో రేవంత్ కొన్నేళ్ల క్రితమే కాంగ్రెస్లోకి వెళ్లిపోయి అక్కడ ముఖ్యమంత్రి కూడా అయిపోయారు. చంద్రబాబు మొన్ననే తిరుగులేని విజయంతో ఆంధ్రాలో అధికారంలోకి వచ్చారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి రేవంత్ వెళ్తారన్న చర్చ కూడా నడిచింది. అయితే చంద్రబాబు అంటే ప్రస్తుతం తెలుగుదేశం నేత మాత్రమే కాదు. ఆయన ఎన్డీఏలో కీలక భాగస్వామి. అటు రేవంత్ ఇండీ కూటమిని లీడ్ చేస్తున్న కాంగ్రెస్ నేత. కాబట్టి వాళ్లిద్దరూ ముఖ్యమంత్రుల హోదాలను దాటుకుని సంబంధాలను నెరపడం ఇప్పుడున్న పరిస్థితుల్లో కష్టమే. కనీసం బహిరంగంగా ఆ పని చేయలేరు.

# ముగిసిన సీఎంల భేటీ

## గంటన్నర పాటు చర్చలు

✍ జయభేరి, హైదరాబాద్, జూలై 6:

ఇప్పటికే రాష్ట్రం విడిపోయి పదేళ్లు అయినా ఇంకా పరిష్కరించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఇందుకోసం ఈ దఫా చంద్రబాబు ముందుగా చొరవ తీసుకున్నారు. వారం రోజుల కిందట ఆయనే తెలంగాణ సీఎం రేవంత్కు ఓ లేఖ రాసి 6వతేదీన కలిసి మాట్లాడుకుందాం అని ప్రతిపాదించారు. రేవంత్ రెడ్డి దీనికి సమ్మతించడంతో శనివారం మీటింగ్ ఖరారు అయింది. మొత్తం 10 అంశాలపై ఈ సమావేశం జరుగుతున్నట్లు సమాచారం. భేటీకి తెలంగాణ నుంచి సీఎం తోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు, ఏపీ నుంచి ముగ్గురు మంత్రులు మంత్రులు అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్రెడ్డి, కందుల దుర్గేష్ ఈ భేటీలో పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల సీఎస్లు, ముఖ్య కార్యదర్శులు కూడా హాజరయ్యారు. దాదాపు 60ఏళ్లు కలిసున్న రాష్ట్రం 2014లో విడిపోయింది. తెలంగాణ ఏర్పాటై కూడా పదేళ్లు దాటినా రెండు రాష్ట్రాల మధ్య సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి. అంతకు ముందున్న రెండు ప్రభుత్వాల్లో ఈ సమస్యల పరిష్కారానికి కొంత వరకూ ప్రయత్నాలు జరిగినా అవి ముందుకు పోలేదు. గడచిన పదేళ్లపాటు తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. 2014లో రాష్ట్రం విడిపోయాక విభజన సమస్యలు పరిష్కరించుకోవడానికి అప్పటి సీఎంలు చంద్రబాబు, కేసీఆర్ ప్రయత్నాలు చేసినా అవి ముందుకు సాగలేదు. కేసీఆర్ అమరావతి ప్రారంభోత్సవానికి హాజరై సంఘీభావం తెలిపారు. ఆ తర్వాత అంతా బాగుంటుదనుకున్నా.. రాజకీయ కారణాలతో ఇద్దరి మధ్యా బాగా దూరం పెరిగింది. ఓటుకు నోటు కేసు ఈ దూరాన్ని శాశ్వతం చేసింది.

...మిగతాది 2 లో



## కలిసి నడుదాం..

విభజన చట్టంలోని 9, 10 వషెడ్యూల్ లోని సంస్థల వాటాల పంపకం ఇంకా తేలలేదు. ఏపీ రీఆర్గనైజేషన్ చట్టం ప్రకారం 89 ప్రభుత్వ కంపెనీలు, 9 కార్పోరేషన్లు 9 వషెడ్యూల్లో ఉన్నాయి. ఏపీ పోలీస్ అకాడమీ, ఫారెస్ట్ అకాడమి, స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ లాంటి 107 సంస్థలు 10 వషెడ్యూల్లో ఉన్నాయి. వీటికి సంబంధించిన ఆస్తులు రెండు చోట్లా ఉన్నాయి. ఎక్కువ ఆస్తులు హైదరాబాద్ నగరంలోనే ఉండటంతో ఉమ్మడి భాగస్వామ్యం ప్రకారం వీటి వాటా తేల్చాలని ఏపీ డిమాండ్ చేసింది. వీటి పంపకం కోసం అప్పట్లో షీలాబేడి నేతృత్వంలో కమిటీ వేసినప్పటికీ.. రెండు ప్రభుత్వాలు తమ వాదనకు కట్టుబడి ఉండటంతో పంపకాలు కుదర్లేదు. మొదటి ఐదేళ్లు ఉద్యోగ సంఘాలు ఎక్కువ ప్రభావం చూపాయి. వాళ్లని కాదని ప్రభుత్వాలు కూడా ముందుకు వెళ్లలేకపోయాయి. తెలంగాణకు చెందిన 104 మంది ఉద్యోగులు ఆంధ్రాలో పనిచేస్తున్నారు. దీనిపై పదేళ్లుగా గొడవ జరుగుతూనే ఉంది. విభజన సమయంలో అప్పటికి తెలంగాణలో ఉన్న 7మండలాలను ఆంధ్రప్రదేశ్లో కలిపారు. విభజించిన ఏపీకి పోలవరం జాతీయ హోదా ప్రాజెక్టు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే ముంపు ప్రాంతంలోని ఈ మండలాలు కచ్చితంగా ఏపీలో ఉండాలి. దీనిపై తెలంగాణలో నిరసన వ్యక్తమైంది. ఆ మండలాలను తిరిగి తెలంగాణకు ఇచ్చేయాలన్న డిమాండ్ మొదలైంది. అయితే అవి ఒకప్పుడు ఆంధ్రాలో ఉన్న ప్రాంతాలే అని ఏపీ వాదిస్తోంది. ఇప్పుడు అన్ని మండలాలను కాకపోయినా కొన్ని ఊర్లను అయినా తెలంగాణలోకి తీసుకురావాలన్న వాదన ఉంది. అక్కడ ప్రజలు కూడా తెలంగాణలో ఉండేందుకే మొగ్గు చూపుతున్నారు. ఇవాల్టి చర్చల్లో రెవిన్యూ

...మిగతాది 2 లో



## గ్రేటర్ సమావేశం.. రసాభసా...

✍ జయభేరి, హైదరాబాద్, జూలై 6:

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొమ్మిదో కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సమావేశం ప్రారంభానికి ముందే ప్రధాన కార్యాలయం ఆవరణలో ఆందోళనకు దిగారు. అనంతరం శనివారం ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం కాగా.. నిరసనలతో కొద్ది నిమిషాల్లోనే మీటింగ్ గందగోళంగా మారింది. బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. ఆమె పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని.. మేయర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మేయర్ విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అని మేయర్ అన్నారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో సమావేశం నుంచి వెళ్లిపోయారు. మీటింగ్ 15 నిమిషాలు వాయిదా వేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. వాయిదా అనంతరం సమావేశాలు తిరిగి ప్రారంభం కాగా.. నేతలు తమ పరిధిలోని

...మిగతాది 2 లో

## పోటాపోటీగా వైఎస్ఆర్ జయంతి..?



- ఏపీ లో రాజన్న బిడ్డల మధ్య మళ్లీ వారసత్వ పోరు
- హాట్ టాపిక్ గా మారింది
- వేడుకలు నిర్వహించనున్న జగన్-షర్మిల

ఏపీలో ఎన్నికలు ముగిసినా.. రాజన్న బిడ్డల మధ్య పోరుమాత్రం ఆగడం లేదు. వైఎస్ఆర్ వారసత్వంపై ప్రస్తుతం అన్నాచెల్లెల్ల మధ్య రాజకీయ రచ్చ మొదలైంది. ఈ నెల 8న వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నాయి ఇరు పార్టీలు. ఇప్పటి వరకు అటు షర్మిల ఇటు జగన్.. ఎవరికి వారు ఇడుపుల పాయ వెళ్లి వైఎస్‌కు నివాళి అర్పించేవారు. కానీ ఇప్పుడు తొలిసారి వైఎస్ జయంతిని తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. షర్మిల మరోవైపు ఓటమి నైరాశ్యంలో ఉన్న వైసీపీ సైతం ఈ విషయంలో తగ్గేదేలేదంటోంది. జులై 8 దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి. సంక్షోభంలో ఉన్న కాంగ్రెస్‌ను వరుసగా రెండు సార్లు అధికారంలోకి తీసుకువచ్చిన వైఎస్ఆర్ తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్, 108 వంటి సేవల పేరు చెబితే ముందుగా గుర్తుకువచ్చేది వైఎస్ఆరే. దురదుష్టవశాత్తూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వరుసగా రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొన్ని నెలలకే.. 2009 సెప్టెంబరు 2 హెలికాప్టర్ ప్రమాదంలో

...మిగతాది 2 లో

## విరిగిన బండరాళ్లు..

- ఇద్దరు పర్యాటకుల మృతి



✍ జయభేరి, డెహ్రాడూన్, జూలై 6:

ఉత్తరాఖండ్ చమోలీలో శనివారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు హైదరాబాద్ పర్యాటకులు ప్రాణాలు

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ముగిసిన సీఎంల భేటీ

ఉమ్మడి హక్కుగా సెక్రటేరియట్లో వచ్చిన భవనాలను అప్పగించడానికి అప్పట్లో ఏపీ ఒప్పుకోలేదు. విభజన చట్టం 9,10 షెడ్యూల్లో ఉన్న ఉమ్మడి సంస్థల విషయంలో తెలంగాణ ప్రభుత్వం మెలిక పెట్టింది. ఆ తర్వాత అది విద్యుత్ సంస్థలు, నీటి వాటాల జగడాల వరకూ వెళ్లిపోయింది. ఏపీలో ప్రభుత్వం మారింది. అంతకు ఆరు నెలల ముందే తెలంగాణలో రెండోసారి సీఎం అయిన కేసీఆర్ ఏపీలో చంద్రబాబును దించడం కోసం.. జగన్ కు సహకరించడం బహిరంగ రహస్యమే. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతి భవన్కు వచ్చిన జగన్.. అన్ని సమస్యలూ పరిష్కరించుకుంటామన్నారు. బేసిన్లు బేషజాలూ వదిలేస్తున్నామని కేసీఆర్ చెప్పారు. రాయలసీమ గొంతెండుతోంది.. గోదావరి నీళ్లు తీసుకెళ్లి దానిని తడుపుదాం అంటూ.. సంయుక్తంగా అప్పటి సీఎంలు ఓ కొత్త ప్రాజెక్టును కూడా ప్రతిపాదించారు. తెలంగాణలోని సెక్రటేరియేట్ బిల్డింగులను జగన్ తెలంగాణకు అప్పగించారు. ఆ తర్వాత ఏమైందో ఏమో కానీ ఏదీ ముందుకెళ్లలేదు. చంద్రబాబు ప్రభుత్వం అంత సీరియస్ గొడవలు లేకపోయినా ఆ తర్వాత జగన్ - కేసీఆర్ కూడా అంటీ ముట్టనట్లే ఉన్నారు. జగన్ ప్రభుత్వం ప్రతిపాదించిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకుంది. కృష్ణా ట్రైబ్యునల్ విషయంలోనూ పేచీలు వచ్చాయి. అయితే ఇదంతా పైకి చేసే నాటకం అని లోలోన వాళ్లిద్దరూ ఒకటే అని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. సెంటిమెంట్ను రగిల్చి రెండు చోట్లా గెలిచేందుకు ఇద్దరు నేతలు వేసిన ఎత్తులని ఆరోపణలు వచ్చాయి. కారణం ఏదైనా.. ఆరునెలల క్రితం తెలంగాణలో నెలరోజుల కిందట ఆంధ్రాలో ప్రభుత్వాలు మారిపోయాయి. మళ్లీ ఇప్పుడు విభజన సమస్యలు తెరపైకి వచ్చాయి. తమ సమస్యల విషయంలో రెండు రాష్ట్రాలూ తమ వాదనలకే కట్టుబడి ఉండటంతో దూరం బాగా పెరిగింది. రాష్ట్ర విభజన నాటి ప్రాంతీయ ద్వేషాలు లేనప్పటికీ.. ప్రభుత్వాల పరంగా పట్టు విడిచే పరిస్థితి లేదు. అయితే చంద్రబాబు - రేవంత్ రెడ్డి మధ్య ఉన్న సాన్నిహిత్యం దృష్ట్యా ఎప్పటినుంచో ఉన్న సమస్యలకు ఓ ముందడుగు పడుతుందా అన్న ఆశ కనిపిస్తోంది.

## కలిసి నడుదాం..

మంత్రులు కూడా పాల్గొంటుడటంతో వీటిపై చర్చ ఉంటుందన్న అంచనా ఉంది. ఇక నీటి ప్రాజెక్టుల విషయంపై ఏం చేస్తారన్న సందేహం ఉంది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ను తెలంగాణ వ్యతిరేకిస్తుంటే.. తెలంగాణలో ప్రతిపాదించిన పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ను ఆంధ్రప్రదేశ్ వ్యతిరేస్తోంది. అయితే ఇప్పుడే వీటి జోలికి వెళ్లకూడదన్న ఆలోచన ఉన్నట్లుగా ఉంది. అందుకే ఈ సారి సమావేశంలో ఏపీ నుంచి ఇరిగేషన్ మంత్రి పాల్గొనడం లేదు. అందువల్ల దీనిపై చర్చలు ఉండవ్ అనుకుంటున్నారు. ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న ఏపీ భవన్ సమస్యను ఆ మధ్య పరిష్కరించుకున్నారు. ఢిల్లీలోని 19.7 ఎకరాల భూమిని రెండు రాష్ట్రాలూ సామరస్యంగా పరిష్కరించుకున్నాయి. అదే చొరవతో మిగిలిన సమస్యల పరిష్కారం కోసం చూస్తున్నారు. అయితే విద్యుత్ సంస్థల ఆస్తుల పంపిణీకి సంబంధించి గొడవలు అలాగే ఉన్నాయి. వాటా ప్రకారం తమకు 6వేల కోట్ల రూపాయలు రావాలని 2014లో తెలుగుదేశం ప్రభుత్వం వాదించింది. ఆ తర్వాత జగన్ ప్రభుత్వం దీనిపై ఒత్తిడి చేయలేదు. దానికి కౌంటర్గా తమకు విద్యుత్ సంస్థల పంపిణీలో అన్యాయం జరిగింది. తమకే 21వేల కోట్లు వస్తాయని కేసీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ నుంచి ఈ మొత్తాన్ని ఇప్పించాలని ప్రతీసారి ఏపీ ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేస్తూనే ఉంది. కేంద్రం మాత్రం ఈ వివాదాన్ని పరిష్కరించడానికి చొరవ చూపలేదు. ఈ విషయంలో రెండు ప్రభుత్వాలు ఏం చేస్తాయన్నది ఇప్పుడు చూడాలి. ఎందుకంటే.. ఏపీ వెనుకడుగు వేస్తే.. అక్కడ ఇబ్బందులొస్తాయి. కేసీఆర్ చెప్పిన లెక్క కాదని ఏపీ చెప్పింది ఒప్పుకుంటే రేవంత్ కు సమస్యలొస్తాయి. విభజన సమస్యలు అంత తేలిగ్గా పరిష్కారం అయ్యేవే అయితే పదేళ్ల నుంచి కొంచం కూడా పురోగతి లేకుండా ఉండవ్. ఈ విషయాలన్నీ భావోద్వేగాలతో ముడిపడి ఉన్నాయి. ఇద్దరు ముఖ్యమంత్రులను కలిపి కూర్చోబెట్టి పరిష్కారం చేయడానికి అప్పుడు రెండు రాష్ట్రాలకూ గవర్నర్గా ఉన్న నరసింహన్ ప్రయత్నించారు. ఆయన విభజన విషయంలోనూ కీలకంగా ఉన్న వ్యక్తి. ఆయన చొరవ చూపితేనే పరిష్కారం కాని సమస్యలు ఇప్పుడు ఎలా తీరతాయన్నది సందేహమే. అయితే ఇక్కడ ఉన్న ఒకే ఒక్క ఆశ ఏంటంటే.. పరస్పరం తీవ్రంగా వ్యతిరేకుంచుకునే వ్యక్తులు ఇప్పుడు సీఎంలు గా లేరు. రేవంత్ రెడ్డి తన వంతుగా తాను పరిష్కారానికి కృషి చేశాను అనే పేరు సంపాదించాలనే తపనతో ఉన్నారు. చంద్రబాబు 2014తో పోల్చితే మరింత శక్తివంతంగా ఉన్నారు. కేంద్రంలో బలంగా ఉన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే కేంద్రంతో చెప్పి ఒప్పించగలిగే పరిస్థితుల్లో ఉన్నారు. అలాగే ఇప్పుడు అప్పటితో పోల్చితే అంత భావోద్వేగమైన సమస్యలు కూడా లేవు. కాబట్టి ఎప్పటి నుంచో ఉన్న కొన్ని మొండి సమస్యలను తాడో పేడో తేల్చడానికి వీళ్లు ప్రయత్నించే అవకాశాలు లేకపోలేదు. కానీ వీళ్లిద్దరి మధ్యా ఉన్న పూర్వ సంబంధాల దృష్ట్యా బీఆర్ఎస్ దీనిని రాజకీయంగా ఎలా వాడుకుంటుంది, తెలంగాణ బీజేపీ ఎలా రియాక్ట్ అవుతుంది.. తెలంగాణ సమాజం ఎలా చూస్తుంది అన్న విషయాలు కూడా గమనించాలి.

## పోటాపోటీగా వైఎస్ఆర్ జయంతి..?

వైఎస్ మరణించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన జగన్ కాంగ్రెస్తో విభేదించి ఆ పార్టీ నుండి బయటకు వచ్చారు. అనంతరం తండ్రి పేరు కలిసొచ్చేలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు. 2014 ఎన్నికల్లో కొద్దిలో అధికారాన్ని అందుకోలేకపోయిన జగన్ 2019 ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. ఏపీ చరిత్రలో ఏ పార్టీకి సాధ్యం కాని రీతిలో 151 స్థానాల్లో గెలిచి అధికారాన్ని చేపట్టారు. జగన్ బలపడిన సమయంలోనే ఏపీలో కాంగ్రెస్ పార్టీ మెల్లగా అంతరించిపోయింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విభజించిన తీరు నచ్చని ప్రజలు మెల్లగా వైఎస్సార్సీపీ వైపు మొగ్గారు. ఇప్పటికీ జగన్ పార్టీకి ఉన్న ఓటు బ్యాంక్ కాంగ్రెస్ పార్టీదే. 151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపీలతో మొన్నటి వరకూ బలంగా కనిపించిన జగన్ పార్టీ ఇప్పుడు బలహీనపడింది. 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఐదేళ్లు తిరిగే సరికి రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీ కూడా ఓడిపోని రీతిలో 11 సీట్లకే పరిమితమయింది. ఇదే అదనుగా కాంగ్రెస్ పార్టీ ఏపీలో బలపడే ప్రయత్నం చేస్తోంది. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణాన్ని అంటూ ఏపీలో వైసీపీ తరఫున ప్రచారం నిర్వహించిన షర్మిల. ఇప్పుడు పీసీసీ చీఫ్ హోదాలో హస్తం పార్టీని బలోపేతం చేయడానికి వ్యూహాలు రచిస్తున్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో కాంగ్రెస్ కనుమరుగైంది. ఈ క్రమంలో రాష్ట్ర పార్టీపగ్గాలను వైఎస్ షర్మిల చేపట్టారు. దీంతో పార్టీ శ్రేణుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. కానీ ఈ ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి దారుణ ఓటమే ఎదరయింది. గతంతో పోలిస్తే ఓటింగ్ శాతం పెరిగినా సీట్లు మాత్రం రాలేదు. అయినా వెనకడుగు వేయని షర్మిల 2029 ఎన్నికలకు పార్టీని ఇప్పటి నుండే బలోపేతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అందుకు వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని భావిస్తున్నారు. ఇప్పటి దాకా వైఎస్ వారసత్వాన్ని, ఆయన ద్వారా వచ్చిన ఓటు బ్యాంకును కాపాడుకున్న జగన్కు ఇకపై గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తున్నారు షర్మిల. వైఎస్ జగన్ షర్మిల ఇద్దరూ వైఎస్ రాజశేఖర రెడ్డి వారసులే. కష్టాల్లో ఉన్న అన్నకు అండగా నిలబడటం కోసం రాజకీయాల్లోకి వచ్చిన షర్మిల వైఎస్సార్సీపీ విజయం కోసం రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. అయితే అన్నతో దూరం పెరగడంతో కాంగ్రెస్ గూటికి చేరిన షర్మిల. వైఎస్ తనయగా ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం తెచ్చే బాధ్యతను తలకెత్తుకున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీ నుంచి వైఎస్ అభిమానులను గతంలో కాంగ్రెస్కు ఓటు బ్యాంకుగా ఉన్న వర్గాలను తిరిగి హస్తం వైపు తీసుకువచ్చే ప్రయత్నాలు చేపట్టారు. ఈ క్రమంలో తొలి అడుగుగా తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను షర్మిల ఉపయోగించుకోబోతున్నారుజులై 8న విజయవాడలో వైఎస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు హాజరు కావాలని కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వంటి కీలక నేతలను స్వయంగా ఆహ్వానించారు షర్మిల.

# గ్రేటర్లో గులాబీకి షాక్




జయభేరి, హైదరాబాద్, జూలై 6:

గ్రేటర్ హైదరాబాద్ లో బీఆర్ఎస్ పరిస్థితి గందరగోళంగా మారింది. తెలంగాణ భవన్ లో ఆ పార్టీ నిర్వహించిన కీలక సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు గైర్హాజర్ అయ్యారు. గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెపై అవిశ్వాసం పెట్టాలన్న యోచనలో బీఆర్ఎస్ ఉంది. అందుకే కార్పొరేటర్లు ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరికీ సమాచారం పంపారు.అయితే ఐదుగురు ఎమ్మెల్యేలు హాజరు కాలేదు. శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద హాజరు కాలేదు. కాలేరు వెంకటేష్, పద్మారావు, ప్రకాష్గౌడ్ మాత్రమే హాజరయ్యారు. మామూలుగా అయితే ఈ సమాశం కేటీఆర్ ఆధ్వర్యంలో జరుగుతోందని పిలిచారు. కానీ కేటీఆర్ ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. సమావేశానికి హాజరు కాలేదు. తలసాని నేతృత్వంలో నిర్వహించారు. ఈ కారణంగా హాజరు కాలేదా లేకపోతే.. కాంగ్రెస్ పార్టీతో టచ్ లోకి వెళ్లారా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. సమావేశానికి హాజరు కావాలని ఫోన్లు చేసినా ఈ ఎమ్మెల్యేలు స్పందించలేదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే పదిమంది కార్పొరేటర్లు కూడా హాజరు కాలేదు. మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెట్టే ప్రయత్నాలు ఈ సమావేశానికి గైర్హాజర్ అయిన నేతల వల్ల సాధ్యమయ్యే అవకాశం లేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. మెజార్టీ గ్రేటర్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తో టచ్ లోకి వెళ్లారని .. వారి అనుచరులైన కార్పొరేటర్లు కూడా అదే దారిలో ఉన్నారని అంటున్నారు. ఒక వేళ అవిశ్వాసం పెట్టినా మజ్లిస్ సహకరిస్తే తప్ప ముందుకు సాగలేరు. మజ్లిస్ ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది. గ్రేటర్ పరిధిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయాలు సాధించింది. కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అయితే రాష్ట్రంలో అధికారం పోవడంతో ఎక్కువ మంది ఎమ్మెల్యేలు అభివృద్ధి కోంస.. పార్టీ మారాలన్న ఆలోచనలో ఉన్నారు. వారితో కాంగ్రెస్ సంప్రదింపులు జరిపిందని చెబుతున్నారు. ఇలాంటి కీలక సమయంలో ... సమావేశాలకు డుమ్మా కొట్టడంతో పార్టీ మార్పు ప్రచారాలకూ మరింత ఊపు వస్తున్నట్లవుతోంది.

# మిషన్ 80.. కాంగ్రెస్ అడుగులు

## మరో 9 మంది కోసం గేట్లు ఓపెన్



జయభేరి, హైదరాబాద్, జూలై 6:

తెలంగాణ కాంగ్రెస్ ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. 80 టార్గెట్ గా పెట్టుకుని వీలైనంత త్వరగా టార్గెట్ ఫినిష్ చేయాలని హస్తం నేతలు కసరత్తు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల ముందు కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్య కనీసం 80కి చేరాలని డిసైడ్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందగా, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్యా బలం 65 కి పెరిగింది. ఇక బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు విడతల వారీగా కాంగ్రెస్ గూటికి చేరారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో కాంగ్రెస్ సంఖ్యా బలం 71 కి చేరింది.ఇక ఈ రెండు మూడు రోజుల్లోనే మరిన్ని చేరికలు ఉంటాయని హస్తం నేతలు చెబుతున్నారు. ఆషాడం మొదలవక ముందే కాంగ్రెస్లోకి వచ్చేందుకు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తో టచ్ లో ఉన్నట్లు, ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో చర్చలు పూర్తయ్యాయట. రెండు మూడు రోజుల్లోనే వారు తమ గూటికి వస్తారని హస్తం నేతలు చెబుతున్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో ఒకరు కాంగ్రెస్లో చేరేందుకు ఒకే చెప్పినట్లు సమాచారం. ఇక మాజీ సీఎం కేసీఆర్ స్వంత జిల్లా మెదక్కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు సైతం కాంగ్రెస్లో చేరేందుకు రెడీగా ఉన్నారట. కరీంనగర్ జిల్లాకు చెందిన ఒక సిట్టింగ్ ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్లో చేరేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గులాబీ పార్టీలోని చాలామంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ టచ్లోకి రావడంతో ఏకంగా బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్లో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తోంది.మొన్నటి వరకు ఎవరిని చేర్చుకుంటే ఏం అవుతుందో అని భయపడ్డ రేవంత్, హై కమాండ్ గ్రీన్ సిగ్నల్తో తన దూకుడు పెంచారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బీజేపీ గాలం వేస్తోందని అప్రమత్తంగా ఉండకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని భావిస్తున్నారట. రాష్ట్ర పరిస్థితులను రేవంత్ మొన్న ఢిల్లీ పెద్దలకు తెలిపినట్టు సమాచారం. ఏదేమైనా అనుకున్న టార్గెట్ రీచ్ కావాలని, ఎవరు అడ్డు చెప్పినా తాము చూసుకుంటామని హై కమాండ్ చెప్పడంతో రేవంత్ తన బాధ్యతను కంప్లీట్ చేసే పనిపై పూర్తి దృష్టి పెట్టారు.

లోకల్ బాడీ ఎన్నికల కోసం పార్టీని పటిష్టం చేయడంతో పాటు ప్రభుత్వ సుస్థిరతను కాపాడుకోవడం కోసం తీసుకోవాల్సిన నిర్ణయాలను ఢిల్లీ టూర్ లో రేవంత్ రెడ్డి అధిష్ఠానానికి తెలియచేశారట. పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కోసం కాంగ్రెస్ గేట్లు తెరిచామని ప్రకటించిన హస్తం నేతలు చేరికలకు కొద్ది రోజులు విరామం ప్రకటించారు. ఇక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో తమతో కలిసి వస్తామని గతంలో చెప్పిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో టచ్ లోకి వెళ్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా సాధించకపోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలు తమ భవిష్యత్తు కోసం నిర్ణయం తీసుకునే ఆలోచనలో పడ్డట్టు సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి తెచ్చేందుకు బీజేపీ సైతం ప్రయత్నాలు మొదలు పెట్టింది. దీంతో ఎమ్మెల్యేలను బీజేపీలోకి వెళ్లకుండా కట్టడి చేయడం, తమతో కలుపుకుపోవడం వెంటనే జరగాలని హస్తం నేతలు భావిస్తున్నారు.ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలపై కూడా కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. మెజారిటీ ఎమ్మెల్సీలు తమకు నెక్స్ టర్మ్ రెన్యూవల్ చేస్తే చేరేందుకు రెడీగా ఉన్నట్లు సమాచారం. అయితే పార్టీ పాలసీ ప్రకారం ముందే హామీ ఇవ్వలేమని పార్టీలో చేరితే మాత్రం సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యనేతలు హామీ ఇస్తున్నారట.

దీంతో రాత్రికి రాత్రే ఆరుగురు MLCలు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఇంకో 9 మంది MLC లను పార్టీలోకి ఆకర్షించి 2/3 మెజార్టీ కంప్లీట్ చేస్తే, BRS విలీనం చేసుకునే యోచనలో కాంగ్రెస్ ఉంది. ఎమ్మెల్సీలను కూడా కాంగ్రెస్ గూటికి చేర్చుకొని పెద్దల సభను కూడా తమ ఆధీనంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. భవిష్యత్తులో ప్రభుత్వం తీసుకొచ్చే కీలక బిల్లులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలంటే మండలిలో కూడా మెజారిటీ సాధించాలని పార్టీ నిర్ణయం తీసుకొని ఎమ్మెల్సీలతో మాట్లాడే బాధ్యతను పలువురు మంత్రులకు అప్పచెప్పినట్టు సమాచారం.



# అసంతృప్తితో కొండా సురేఖ

జయభేరి, వరంగల్, జూలై 6:

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు రాత్రికి రాత్రే కాంగ్రెస్ పార్టీలో చేరిపోతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో మరో వికెట్ పడింది. ఆ పార్టీ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కాంగ్రెస్ గూటికి చేరారు. రెండు నెలలుగా సారయ్య పార్టీ మారుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. చివరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. సారయ్య చేరిక తో వరంగల్ లో రాజకీయ అలజడి మొదలైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకుడిగా, మాజీ మంత్రిగా, ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న బస్వరాజు సారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన సారయ్య 1999నుండి 2009 వరకు వరుసగా మూడుసార్లు గెలిచారు. 2009నుండి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా చేశారు. 2014 ఎన్నికల్లో బీ అర్ ఎస్ అభ్యర్థి కొండా సురేఖ చేతిలో ఓడిపోయారు. అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా 2016 లో బీ అర్ ఎస్ లో చేరారు. 2018 ఎన్నికల్లో టిక్కెట్ వస్తుందనుకున్నాను. సిట్టింగ్ ఎమ్మెల్యే కొండా సురేఖ, సారయ్య ను కాదని అప్పటి మేయర్ నరేందర్ కు వరంగల్ తూర్పు టిక్కెట్ ఇచ్చారు. దీంతో సురేఖ తిరిగి కాంగ్రెస్ లోకి వెళ్ళగా. సారయ్య కు 2020 లో కే సీ ఆర్ గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సారయ్య స్వంత గూటికి చేరుకున్నారు.సారయ్య కాంగ్రెస్ లో చేరికతో రాజకీయ అలజడి మొదలైంది. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా గెలిచిన కొండా సురేఖ మంత్రిగా ఉన్నారు. ఆపరేషన్ ఆకర్ష్ లో భాగంగా బీ అర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి నేతలు క్యూ కడుతున్నారు. మంత్రి సురేఖ చేరికల పై అసంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు బహిరంగంగానే మాట్లాడుతున్నారు. సొంత నియోజకవర్గ వరంగల్ తూర్పు తో పాటు కొండ సురేఖ పాత నియోజకవర్గం పరకాలలో తనకు తెలియకుండా ఎలా పార్టీలో కి చేర్చుకుంటారని గుర్రుగా ఉన్నారు. ఇదే సమయంలో సారయ్య కాంగ్రెస్ లో చేరడంతో కొండా సురేఖ అంతర్మానంలో పడింది. ఇప్పటికే సురేఖ కొత్తగా వచ్చిన నేతలను కలుపుకొని పోక పోవడం, దూరంగా పెట్టడంతో రాజకీయ దుమారం కొనసాగుతుంది. కొండా సురేఖ తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అసంతృప్తి తో ఉన్నారట. ఇదే సమయంలో బసవరాజ్ సారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తూర్పు నియోజకవర్గంలో రాజకీయ అలజడి మొదలైందని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి సైతం అనేకసార్లు కొండ దంపతులను మందలించినట్టు సమాచారం. సారయ్యను సైతం కొండా సురేఖకు తెలియకుండానే పార్టీలోకి తీసుకువచ్చారనే ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగర పర్యటన రోజే సారయ్య చేరిక ఖరారైంది. ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి సారయ్యతో మంతనాలు జరిపారు. బస్వరాజు సారయ్య వరంగల్ తూర్పు నియోజకవర్గం తోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంచి పట్టున్న నాయకుడు. హంగు ఆర్భాటాలని లేని నాయకుడిగా నిత్యం ప్రజల్లో ఉండే నేతగా సారయ్య కు మంచి గుర్తింపు ఉంది.

## విరిగిన బండరాళ్లు..

కోల్పోయారు. అక్కడ కొండ చరియలు విరిగిపడడంతో బండరాళ్లు ఢీకొని వీరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బద్రీనాథ్ జాతీయ రహదారిపై చత్వాపీపాల్ సమీపంలో గౌచర్, కర్ణప్రయాగ్ మధ్య ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడించారు. హైదరాబాద్కు చెందిన నిర్మల్ షాహి (36), సత్యనారాయణ (50)లు హిమాలయ దేవాలయం నుంచి మోటార్ సైకిల్పై తిరిగి వస్తుండగా.. కొండపై నుంచి పడ్డ బండరాళ్లు వీరిని ఢీకొట్టినట్లు చెప్పారు. కొండచరియలు విరిగిపడిన శిథిలాల నుంచి వీరి మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మరోవైపు, కొండచరియలు విరిగిపడడంతో బద్రీనాథ్ నేషనల్ హైవేపై పలు చోట్ల ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రుద్రప్రయాగ్ కేదార్ నాథ్ జాతీయ రహదారిపైనా రాకపోకలు నిలిచిపోయాయి.కాగా, ఉత్తరాఖండ్ వ్యాప్తంగా భారీ వర్షాలతో నదులన్నీ నిండి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. శని, ఆదివారాల్లోనూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షాలతో ముందు జాగ్రత్తగా రుద్రప్రయాగ్లోని అన్ని స్కూళ్లకు విద్యా శాఖ సెలవు ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## గ్రేటర్ సమావేశం.. రసాభసా...

సమస్యలను ఏకరవు పెట్టారు.బల్దియా కౌన్సిల్ సమావేశానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులు, బీజేపీ నేతలు హాజరయ్యారు. కాగా, మేయర్, డిప్యూటీ మేయర్లపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు. మేయర్ గద్వాల విజయలక్ష్మితో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత, మరికొంత మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్లో చేరడంతో వీరి రాజీనామాకు పట్టుబట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్కు చెందిన గ్రేటర్ ప్రజా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కావాలని నిర్దేశించింది. పార్టీ మారిన మేయర్ రాజీనామా డిమాండ్, ఇతర సమస్యలపై బహిరంగంగా ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు. 150 మంది కార్పొరేటర్లలో ఇద్దరు ఎంఐఎం కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు. మరో ఇద్దరు ఎర్రగడ్డ, గుడిమల్కాపూర్ కార్పొరేటర్లు చనిపోయారు. ప్రస్తుతం 47 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మేయర్ పదవికి విజయలక్ష్మి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు పట్టుకొని పోడియంను చుట్టుముట్టారు. దీంతో సమావేశంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యుల దగ్గర సబ్జెక్టు లేదు.. అందుకే ఆందోళన చేస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. ముందు పార్టీ పిరాయింపులను ప్రోత్సహించింది ఎవరు..? మీకు మాట్లాడటానికి సిగ్గుండాలి అంటూ మేయర్ ఫైర్ అయ్యారు.ఎంఐఎంకు 41 మంది, బీజేపీకి 39, కాంగ్రెస్కు 19 మంది సభ్యులున్నారు. దాదాపు నాలుగున్నర నెలల తర్వాత జరుగుతున్న కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అన్ని పార్టీలకు సంబంధించి 23 ప్రశ్నలతో సుదీర్ఘంగా చర్చ సాగేలా సభ సిద్ధమైంది. ఈ క్రమంలో సమావేశం ప్రారంభం కాగానే.. బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసనతో సభ రసాభాసగా మారింది. అనంతరం నగరంలో పారిశుద్ధ్యం సరిగ్గా లేదని.. మేయర్ సహా అధికారులు చోద్యం చూస్తున్నారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర నేతలు సైతం జీహెచ్ఎంసీ పరిధిలోని సమస్యలు ఏకరవు పెట్టారు. వానా కాలం సమీపించినా నాలాల్లో పూడిక తీత పనులు జరగట్లేదని ఆందోళనకు దిగారు. చెరువులు కబ్జాకు గురవుతున్నాయని.. ఖాళీ పైపులు, గుర్రపు డెక్కలతో కొందరు కార్పొరేటర్లు నిరసన తెలిపారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేశారు.

# అభివృద్ధికి సహకరించండి

▸ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

జిల్లా ఇంఛార్జి మంత్రి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబునీ గ్రేటర్ హైదరాబాద్ ఎమ్మెల్యేలతో కలిసి వినతిపత్రం ఇచ్చిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఉప్పల్ నియోజవర్గ అభివృద్ధికి సహకరించి నిధులను కేటాయించాలని జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబుని Dr BR అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. సానుకూలంగా సంధించిన మంత్రి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరిక మేరకు ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, గోపీనాథ్, కృష్ణారావు, వివేకానంద గౌడ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, అరిక పూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.





## అణగారిన వర్గాల గొంతుక జగ్జీవన్‌రామ్

▸ గుండ్లపోచంపల్లిలో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు - భానుచందర్

**జయభేరి, మేడ్చల్ :**

అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప నాయకుడు మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని యువనాయకుడు కుండ భానుచందర్ అన్నారు. శనివారం బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుండ భానుచందర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ అని తెలిపారు. అన్ని వర్గాల సమానత్వాన్ని చాటి చెప్పిన జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధన నేటితరం నాయకులు, యువకులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కుండ భానుచందర్, ముక్కిడిగల్ల మహేష్ మాదిగ, కుండ ప్రవీణ్ కుమార్, పొట్టొల రవి మాదిగ, కొమ్ము సుభాష్, డప్పు మహేష్,ముక్కిడిగళ్ళ సురేష్, పోటోల్ల జనార్ధన్, కొమ్ము రాజు, డప్పు మనోజ్, రాజేష్, నితీష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 1 ప్రకారం ఫీజు నియంత్రణ

▸ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు ఫీజు రియంబర్మెంట్ తక్షణం విడుదల చెయ్యాలి.
▸ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి.
▸ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి, సొంత భవనాలు నిర్మించాలి
▸ విద్యాసంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి
▸ బిఆర్ఎస్వీ మండల అద్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్



**జయభేరి, దేవరకొండ :**

జీవో నెంబర్ 1 ప్రకారం ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి అని బిఆర్ఎస్వీ మండల అద్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం పట్టణములో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు ఫీజు రియంబర్మెంట్ తక్షణం విడుదల చెయ్యాలి అని ఆయన కోరారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి, సొంత భవనాలు నిర్మించాలి అని ఆయన అన్నారు. విద్యాసంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

▸ సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీకి పోవడానికి సమయం తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదు
▸ వానాకాలం రైతు బంధు తక్షణమే రైతుల ఖాతాలలో జామచేయాలి
▸ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాన చినుకు పడితే రైతు బంధు పైసలు పడేవి
▸ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలి
▸ షరతులు లేకుండా ఎకరాకు రూ. 7500 ఇవ్వాలి
▸ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కేసీఆర్ సీఎం అవుతారు.. KCR తెలంగాణకు శ్రీరామ రక్ష
▸ నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, దేవరకొండ :**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు, రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు.శనివారం దేవరకొండపట్టణంలో ఆయన మాట్లాడుతూ.....వానాకాలం రైతు బంధు తక్షణమే రైతుల ఖాతాలలో జామచేయాలి అని ప్రభుత్వాన్ని కోరారు.వానాకాలం వచ్చింది, కానీ రైతులకు పంట పెట్టుబడి సహాయం గురించి కాంగ్రెస్ నోరు మెదపడం లేదు అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాన చినుకు పడితే రైతు బంధు పైసలు పడేవి అని ఆయన తెలిపారు.ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలి అని కోరారు. షరతులు లేకుండా ఎకరాకు రూ. 7500 ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన, నిర్బంధాలు, అరెస్ట్ లతో అరాచక పాలన చేస్తుండు రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు.విద్యుత్ ఉత్పత్తి పెరిగిన, 24 గంటల కరంట్ అందించలేని చేతకాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.రైతుబంధు లేదు, బోనస్ లేదు, 15వేలు రైతు భరోసా లేదు అని అన్నారు.రైతులను నట్టేట ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా కేసీఆర్ గారే సీఎం అవుతారు, KCR గారే తెలంగాణ కు శ్రీరామ రక్ష అని ఆయన తెలిపారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఫ్రెషర్స్ డే వేడుకలు

▸ కొత్త విద్యార్థులకు ఆప్యాయంగా స్వాగతం పలకడమే ఫ్రెషర్స్ డే

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ సిమర్ల రాజ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కొత్తగా చేరిన విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరితో సోదర భావంతో కలిసి మెలిసి అన్యోన్యంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రకమైన వేడుకలు జూనియర్లకు బంధాలను ఏర్పరచుకోవడానికి సీనియర్లతో మంచి సమన్వయాన్ని నిర్ధారించడానికి సహాయపడతాయని అన్నారు. ఇది అందరి మధ్య మంచి అవగాహనకు దారితీస్తూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి, వారి సృజనాత్మకతను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని,వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని, అలాగే పోటీ ప్రపంచంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్ధకత ఉంటుందన్నారు. మొదటి అడుగు ఎప్పుడు కఠినంగానే ఉంటుందని, పట్టు వీడని విక్రమార్కుడిలా ముందుకు సాగితే విజయం మీదేనని, ఓటమి నిరాశకు కారణం కాకూడదని, కొత్త ప్రేరణకు పునాది కావాలని విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నవీన్ గౌడ్,వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

▸ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9.8 GPA సాధించి బాసర లోని IIIT సిటు సాధించిన విద్యార్థి T శివకుమార్ ను స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అభినందించి, నగదు పురస్కారం అందించి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. అనంతరం నూతనంగా పాఠశాలకు బదిలీలలో విచ్చేసిన ఉపాధ్యాయులను పూల బొకే, శాలువాతో సన్మానించి, స్వాగతించిన కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి. తదనంతరం ఇద్దరు వాలంటీర్లకు సాలరీని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, సత్యనారాయణ, రవిందర్ చారి, శివరాజు, తిరుమలేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నూతన ఉపాధ్యాయులకు స్వాగతం

▸ దేవరయాంజాల్ లోని ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు
▸ ఉపాధ్యాయుల సేవలను కొనియాడిన విద్యార్థులు, గ్రామస్తులు



**జయభేరి, జులై 6:**

మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఆరుగురు ఉపాధ్యాయులు ఇటీవల బదిలీపై వెళ్ళారు. కాగా బదిలీపై వెళ్లిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేష్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయులు సుధాకర్, సుధాకర్ రెడ్డి, రామ్మోహన్, రాణి, రేష్మ, రాధిక లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో వారు అందించిన సేవలను అటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల ఛైర్మన్, గ్రామస్తులు కొనియాడారు. ఉపాధ్యాయులు వేరే చోటకి వెళ్లడంపై విద్యార్థులు విచారం వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా పాఠశాలకు విచ్చేసిన ఉపాధ్యాయులకు వారు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేశ్, పాఠశాల ఛైర్మన్ కట్ట మీన, తుంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, డాక్టర్ సింగం రామారావు, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి, పూజారి రామాచార్యలు, ఉపాధ్యాయులు హరికృష్ణ రెడ్డి, ప్రశాంత్, మంజులత, తిరుమల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు


▸ ఉపాధ్యాయులు అందించిన సేవలపై తాళ్ల జగదీష్ గౌడ్ ప్రశంస



**జయభేరి, జులై 6:**

మేడ్చల్ జిల్లా అలియాబాద్ లోని ఏంపిపిఎస్ మల్లన్నగుడి పాఠశాలలో గత 11 సంవత్సరాల నుంచి సేవలు అందించిన ఉపాధ్యాయులు పుష్పలత, విజయలక్ష్మి, మరియు రమేష్‌లు ఇటీవల బదిలీపై వెళ్ళారు.కాగా శనివారం పాఠశాలలోని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి బదిలీపై వెళ్తున్న వారికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారిని పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. 11 సంవత్సరాలుగా సేవలు అందించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దిన ఉపాధ్యాయులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



**జయభేరి,ఉప్పల్ :**

ఉప్పల్ సర్కిల్ చిల్కానగర్ డివిజన్లో షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని అతిథులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుడిగా, కేంద్ర మంత్రిగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలంగా వివిధ శాఖల్లో కేంద్రం మంత్రిగా పనిచేసి అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులతో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయన సొంతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందుముల పరమేశ్వర్ రెడ్డి, జెల్లీ మోహన్, పిట్టల నరేష్, సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొండ్ర రాములు, పల్నాటి డేవిడ్, అంతగల్ల అశోక్, పొడిశెట్టి కృష్ణ, రామ్చర్ల బలరాం, నీరుడు అంజన్ కుమార్, అల్లిబిల్లి మహేందర్, చంద్రయ్య పల్నాటి కిష్టయ్య, కొంగర రామచందర్ పడిగం రాంనర్సయ్య, ఎడ్ల పరమేష్, రఘు హరిబాబు, బొల్లం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ కిరాణా అండ్ జనరల్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఈనెల 3 తేదీన గోవాలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న విషయం విధితమే. శనివారం అధ్యక్షులు నీల బుచ్చయ్య కొత్త జనరల్ బాడీ సమక్షంలో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులలో చిట్టి పొలు మల్లయ్య, బండారు జగదీశ్వర్, తడకమల్ల బిక్షమయ్య, నేలంటి కిరణ్ కుమారు, పందిరి వెంకన్న, యాద బిక్ష్మయ్య,అకుతోట రాజు,దాచేపల్లి రామకృష్ణ, ఆలంపల్లి గోపి, గూడెల్లి రమేష్, కర్నాటి మనిదీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని కిరాణా అండ్ జనరల్ మర్చంట్ అసోసియేషన్ పి ఎస్టీ లు ఒక ప్రకటనలో తెలియజేసినారు. అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు అందరూ ఐక్యమత్యంతో అసోసియేషన్ అభివృద్ధికి సహకరించాలని పిఎస్టీలు కోరారు.

## ప్రింట్ మీడియా జర్నలిస్టులకు సన్మానం

- జర్నలిస్టుల సేవలు మరువలేం
- ప్రజలకు ప్రభుత్వానికి వారధి జర్నలిస్టులు
- ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచి తమ కలంతో, గలంతో సమాజానికి వెన్నుముకై నిలుస్తున్న జర్నలిస్టులు
- దేవరకొండ నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్




✍ జయభేరి, దేవరకొండ :

జర్నలిస్టులు ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచి తమ కలంతో,గలంతో సమాజానికి వెన్నుముకై నిలుస్తున్నారని బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం స్థానిక ఐబీ లో నూతనంగా ఎన్నికైన దేవరకొండ దేవరకొండ ప్రింట్ మీడియా గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు, కార్యవర్గం, కార్యవర్గ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్షణం సమాజసేవలో ముందుండే జర్నలిస్టుల సేవలు మరువలేవని, సమాజంలో జర్నలిస్టులు ఫోర్త్ పిల్లర్ అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా జర్నలిస్టులో పాత్ర అద్వితీయమని పేర్కొన్నారు. జర్నలిస్టులను గౌరవించుకోవడం సమాజ విధి అని అన్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు పిఎస్టీలు మాట్లాడుతూ బీసీ సంఘం ఆధ్వర్యంలో చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ చేసే సేవ కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. సన్మానం పొందిన వారిలో గౌరవ అధ్యక్షుడు గాదె గిరిధర్ రావు, అధ్యక్షులుగా వైఎస్ కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి శివప్రసాద్, కోశాధికారిగా అవిరినేని శ్రీపతిరావు, ఉపాధ్యక్షులుగా జూలూరు వెంకటయ్య గౌడ్, ముదిగొండ రామదాస్, సింగం నారాయణ,సహాయ కార్యదర్శిగా దర్శనం విష్ణు, ప్రచార కార్యదర్శిగా ముసిని అంజన్ కార్యవర్గ సభ్యులుగా ఇలియాస్ బాబా, పగిళ్ల శ్రీను, కర్నాటి సైదులు, కుర్మేటి వెంకటేష్, పగిడిమర్రి యాదగిరి, తిరందాసు వెంకటేశ్వర్లు, జంతుక లింగం, బొడ్డు వెంకటరమణ, ముసిని అంజిబాబు, దువ్వ ప్రవీణ్, బొడ్డు మల్లేష్, అజమతుల్లా, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కురేళ్ల కృష్ణమాచారి, చొల్లేటి భాస్కరాచారి, రాసమల్ల నాగయ్య, సిరందాసు జగదీశ్వర్, నక్క వెంకట నారాయణ, బ్రహ్మచారి, అంజయ్య, చీత్రియాల శ్రీనివాస్, లయన్ పగిడిమర్రి శ్రీనివాస్, రామకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.



## పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభం





✍ జయభేరి, దేవరకొండ :

ప్రయాణికులకు సేవలు విస్తరించడంతో పాటు దేవరకొండ డిపో నుంచి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడుపుటకు నిర్ణయం తీసుకున్నట్లు అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుణ్యక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వెళ్తుండడంతో అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్ళు భక్తులకు దేవరకొండ ఆర్టీసీ డిపో తరఫున శుభవార్త అని అన్నారు. 19072024 శుక్రవారం రాత్రి 08.00గంటలకు దేవరకొండ నుండి బయలుదేరి 20.07.2024 శనివారం ఉదయం 08.00 గంటలకు "కాణిపాకం" స్వామి వారి దర్శనం చేసుకొని, మద్యాహ్నం భోజనం తరువాత, 2 గంటలకు కాణిపాకం నుండి బయలుదేరి సాయంత్రం 05.00 గంటలకు "శ్రీపురం గోల్డెన్ టెంపుల్" దర్శనం అనంతరం అదే రోజు రాత్రి 08.30 గంటలకు గోల్డెన్ టెంపుల్ నుండి బయలుదేరి రాత్రి 12.00 గంటలలోపు అరుణాచలం చేరుకొని, తెల్లవారితే ఆదివారం 21 వ తేదీన "పౌర్ణమి" నాడు అరుణాచల 'గిరి ప్రదక్షిణ' పూర్తి చేసుకొని, సాయంత్రం 05.00 గంటలకు దేవరకొండకు తిరుగు ప్రయాణం ఉంటుందని అన్నారు. తిరిగి తేది: 22.07.24 సోమవారం ఉదయం 08.00 గంటలకు దేవరకొండకు చేరుకుంటుందని అన్నారు. బస్సు చార్జీల వివరాలు (టోల్ ప్లాజా, బార్డర్ టాక్స్ కలిపి).. సూపర్ లగ్జరీ బస్సు: పెద్దలకు రూ. 4వేల, చిన్నపిల్లలకు రూ. 2200 ఆర్టీసీ నిర్వహించిందని అన్నారు. తదుపరి సమాచారం కొరకు 7382833031 ఈ నెంబర్ ను సంప్రదించాలని కోరారు. టీ, టిఫిన్, భోజనం, దర్శనం టికెట్లు, వసతి ఖర్చులు ఎవరివి వారే భరించాలని అన్నారు.

## ఆషాఢ బోనాల దశాబ్ది ఉత్సవాలు







- అట్టహాసంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహణ

✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ ఆషాడ మాస బోనాల దశాబ్ది ఉత్సవాలను ఆర్భాటంగా, అట్టహాసంగా, అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ తెలిపారు.

శనివారం బేగంపేట హరిత టూరిజం ప్లాజాలో బోనాల దశావృత్సవాలు 2024 ఏర్పాట్లకు సంబంధించిన చెక్కులను దేవాలయాల కమిటీలకు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ, హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ బోనాల జాతర ప్రతి సంవత్సరం జరుగుతుందని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఆర్భాటంగా, అట్టహాసంగా,అత్యంత వైభవితంగా నిర్వహించేందుకు ఆషాడ మాస బోనాలు దశాబ్ది ఉత్సవాల నిర్వహణ కోసం గతం కంటే ఎక్కువ నిధులు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు కేటాయించిందన్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అనేక సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు.

బోనాల ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు జూన్ 15న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం బ్రాకెట్లో ఏమన్నా ఎంసి ఆర్ హెచ్ ఆర్ డి లో రాష్ట్రస్థాయి అధికారులతో సమావేశం, జూన్ 20న హైదరాబాద్ కలెక్టరేట్ లో జిల్లా స్థాయి అధికారులతో సమావేశం, జూన్ 25న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో, జూన్ 26న బేగంపేట హరిత ప్లాజాలో ఉన్నతాధికారులు, దేవాలయాల కమిటీ సభ్యులతో, జూన్ 26న గోల్కొండ కోట జగదాంబ మహంకాళి దేవస్థానంలో అధికారులు, దేవాలయ కమిటీ సభ్యులు, పీస్ కమిటీ సభ్యులతో ఆషాడ మాసం బోనాలు విజయవంతంగా నిర్వహించడానికి సమావేశాలు నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. జూన్ 7 నుండి ఆగస్టు 4 వరకు నిర్వహించు ఆషాడ మాసం బోనాలు ఏ దేవాలయంలో ఏ రోజు నిర్వహిస్తారు అనే వివరాలతో కూడిన పాంప్లెట్ ను వాట్సప్ ద్వారా, ఇతర మార్గాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని కమిటీ సభ్యులకు కోరారు.

జూలై 7న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయంలో బోనాలు, తొట్టెల, రథం ఊరేగింపు మరియు మెట్ల పూజ, సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో ఘటోత్సవము, జులై 8న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో ఎదుర్కోళ్లు ఉత్సవం, సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో ఘటోత్సవం, జూలై 9న ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో కళ్యాణం, సికింద్రాబాద్ సే ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో ఘటోత్సవం, జులై 10న బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో చండీ హోమం, రథోత్సవం, మహంకాళి దేవాలయంలో ఘటోత్సవం, జులై 11న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి ఆలయంలో బోనాలు, సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో ఘటోత్సవం, జూలై 12న మరియు 13 న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో ఘటోత్సవం, జూలై 14న గోల్కొండ మహంకాళి దేవాలయంలో బోనాలు, అంబర్పేట శ్రీ మహంకాళి దేవాలయంలో, జూలై 15న నుండి జూలై 17 వరకు సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయం, అంబర్పేట శ్రీ మహంకాళి దేవాలయంలో ఘటోత్సవం, జూలై 18న గోలకొండ శ్రీ జగదంబ మహంకాళి ఆలయంలో బోనాలు చండీ హోమం, పూర్ణహుతి, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయం, అంబర్పేట శ్రీ మహంకాళి దేవాలయంలో ఘటోత్సవము, జూలై 19న లాల్ దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి దేవాలయం, ఉప్పుగూడ, శ్రీ మహంకాళి దేవాలయం, శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం, హరి బౌలి శ్రీ అక్కన్న మాదన్న దేవాలయం శాలిబండ, మిర్యాల మండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయం, గౌలిపుర శ్రీ మహంకాళి దేవాలయం, శ్రీ భారత మాత కోట మైసమ్మ దేవాలయం, హైదరాబాద్,మురాద్ మహల్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం, సుల్తాన్ షాహి శ్రీ జగదంబ దేవాలయం, రాక్షస బండ శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం, సిబిఐ క్వార్టర్స్ లోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, అలియాబాద్ శ్రీ దర్బార్ మైసమ్మ దేవాలయం, అలీజ కోట్ల శ్రీ మహంకాళి దేవాలయం లలో కలశ స్థాపన కుంకుమార్చన, సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయం, అంబర్పేట శ్రీ మహంకాళి దేవాలయం లో ఘటోత్సావము, జూలై 21న అమ్మవారి ఘట స్వాగతం, జూలై 22న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో రంగం భవిష్యవాణి, అంబానీ ఊరేగింపు మరియు మహా హారతి, అంబర్పేట్, కార్వాన్ ఘటోత్సవం, హోమం, జూలై 23న అంబర్పేట్, సబ్జీడీ నటరాజ్ నగర్ కార్వాన్ లో ఘటోత్సవము ఊరేగింపు కార్యక్రమాలు, జూలై 24న లాల్ దర్వాజా, ఉప్పుగూడ, హరి బౌలి శాలిబండ, మిర్యాల మండి గౌలిపుర, హైదరాబాద్ మురాద్ మహల్, సుల్తాన్ షాహి రామ్బక్షబండ, సిబిఐ క్వార్టర్స్, అలియాబాద్, అలీజాకోట్ల, అంబర్పేట్ కార్వాన్ దేవాలయాల్లో శాకాంబరి అలంకరణ దర్శనం, ఉత్సవము మరియు హోమం, జూలై 25న గోల్కొండ, అంబర్పేట్, కార్వా, ముస్లిం గంజ్ దేవాలయాల్లో బోనాలు ఘటోత్సవము హోమం, ఘట స్థాపన, జూలై 26న సబ్జీమండి, నటరాజ్ నగర్, అంబర్పేట, మిర్యాల మండి, ఉప్పు గూడ లోని దేవాలయాల్లో హోమం ఘటోత్సవము, శాంతి కళ్యాణం, జూలై 27న కార్వాన్, అంబర్పేట్, ముస్లిం గంజ్ బ్రిడ్జి, సబ్జీ మండి, నరాజనగర్, గోల్కొండ లాల్ దర్వాజా హరిబౌలి లోని దేవాలయాల్లో అభిషేకం, మైల బోనం, ఊరేగింపు, ఘటోత్సవము కళ్యాణం, జూలై 28న మురాద్ మహల్, హరి బౌలి, ముస్లిం గంజ్ బ్రిడ్జి, సబ్జి మండి, నటరాజ్ నగర్, చిలకలగూడ, ఉప్పు కూడా మిర్యాల మండి, గౌలిపుర, సుల్తాన్ షాహి, హరి బౌలి, రామ్బక్షబండ, అలియాబాద్, సిబిఐ క్వార్టర్స్, బోయిగూడ, అలిజాకోట్ల, అంబర్పేట్, కార్వాన్, చార్మినార్ ఎన్టీఆర్ నగర్, ఎల్బీనగర్ నాచారం లోని దేవాలయాలలో బోనాలు, శాంతి కళ్యాణం రంగం రథయాత్ర అభిషేకం అంబారీ ఊరేగింపు తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలు, జూలై 29న హరి బౌలి, చిలుకలగూడ, ఉప్పుగూడ, లాల్ దర్వాజా, మిర్యాల మండి, హైదరాబాద్ సుల్తాన్ షాహి, ముస్లిం గంజి బ్రిడ్జి, అంబర్పేట్ లోని రంగం అంబారి ఊరేగింపు, సామూహిక ఊరేగింపు, జూలై 30న లాల్ దర్వాజా, ఉప్పుగూడ, హరి బౌలి, మిర్యాల మండి, గౌలిపుర, మురాద్ మహల్, రామ్ బక్ష బండ, సుల్తాన్ షాహి, సిబిఐ క్వార్టర్స్, అలియాబాద్ అలిజాకోట్ల లోని దేవాలయంలో అమ్మవారి పూజ, ఆగస్టు 1న గోల్కొండ శ్రీ జగదంబ మహంకాళి దేవాలయంలో బోనాలు, ఆగస్టు 4న గోల్కొండ శ్రీ జగంబ మహంకాళి దేవాలయంలో బోనాలు కుంభహారతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య, దేవదాయ శాఖ, సమాచార శాఖ కమిషనర్ హన్మంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, వివిధ దేవాలయాల కమిటీ సభ్యులు, దేవదాయ శాఖ దీప్తి కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.




రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... హైదరాబాద్ సాంస్కృతి సంప్రదాయాలను రాష్ట్ర, దేశవ్యాప్తంగా నిలిచేలా ఉత్సవాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, తాను, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ శ్రీధర్ బాబు అధికారులను, స్థానిక దేవాలయాల కమిటీలను భాగస్వామ్యం చేసుకుంటూ ఉత్సవాలు విజయవంతం అయ్యేలా చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసిన ఉత్సవాల విజయవంతరానికి ప్రజల సహకారం కావాలన్నారు. శాంతిభద్రతలను కాపాడుతూ ఉత్సవాలను విజయవంతం చేయడానికి స్థానిక ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. నిర్వహణలో ఎలాంటి లోటుపాటు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందరికీ ఆషాడ మాస బోనాలు ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంతా సమృద్ధిగా వర్షాలు పడి మంచి పంటలు పండాలని ప్రజలంతా సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు. మంత్రులు. బోనాల పండుగ సందర్భంగా ఏర్పాట్ల కోసం వివిధ దేవాలయాల కమిటీ సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు. బోనాల ఉత్సవ క్యాలెండర్ కాఫీ టేబుల్ బుక్ ఈవెంట్ క్యాలెండర్, ఉత్సవాల పోస్టర్, బోనాల పండుగ పై మామిడి హరికృష్ణ రాసిన పుస్తకం, బోనాల పండుగ పై పాట సిడిని మంత్రులు కొండ సురేఖ పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించినారు.

## రాజ్ తరుణ్ కేసులో ట్విస్ట్...

✍ జయభేరి, హైదరాబాద్, జూలై 6:





టీవల యంగ్ హీరో రాజ్ తరుణ్.. తనను మోసం చేశాడంటూ ఒక అమ్మాయి పోలీసులను ఆశ్రయించడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. లావణ్య అనే యువతి.. హీరో రాజ్ తరుణ్‌తో తాను 11 ఏళ్ల నుంచి కలిసుంటున్నానని, ఇప్పుడు ఓ హీరోయిన్ కోసం తనను వదిలేసి వెళ్లిపోయాడని ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఒక్కసారిగా ఈ వార్త సంచలనంగా మారింది. లావణ్య చేసిన ఆరోపణలు రాజ్ తరుణ్ ఖండించాడు. కానీ లావణ్య మాత్రం తాను చెప్తుంది నిజం అని నిరూపించడం కోసం హీరోయిన్‌తో మాట్లాడిన ఫోన్ సంభాషణను లీక్ చేసింది. అవతల మాట్లాడుతున్న హీరోయిన్.. మాల్వీ మల్హోత్రా అని ఆమె పేర్కొంది. అయితే, అది ఎంతవరకు వాస్తవం అనేది తెలియాల్సి ఉంది.తను రాజ్ తరుణ్ ప్రేమలో ఉన్నారని, 11 ఏళ్లగా ఒకే ఇంట్లో కలిసే ఉంటున్నామని లావణ్య తెలిపింది. రాజ్ తరుణ్ తనను గుడిలో పెళ్లి కూడా చేసుకున్నాడని షాకింగ్ ఆరోపణలు చేసింది లావణ్య. అంతా బాగానే ఉన్నా గత కొన్నిరోజులుగా తన కోస్టార్‌తో సంబంధం పెట్టుకొని, ఇల్లు వదిలేసి వెళ్లిపోయాడని చెప్పుకొచ్చింది. దీంతో పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడనే ఆరోపణలతో రాజ్ తరుణ్‌పై కేసు పెట్టడానికి పోలీసులను ఆశ్రయించింది లావణ్య. రాజ్ తరుణ్.. తనను వెంటపడొద్దని, చంపి శవం మాయం చేస్తానని బెదిరిస్తున్నాడంటూ షాకింగ్ ఆరోపణలు చేసింది. ఆపై రాజ్ తరుణ్ కోస్టార్‌తో ఫోన్‌లో మాట్లాడిన సంభాషణను బయటపెట్టింది లావణ్య. "నీతో రిలేషన్ మొదలుపెట్టిన తర్వాత రాజ్ తరుణ్ నన్ను దూరం పెడుతున్నాడు" అని ఫోన్‌లో చెప్పుకొచ్చింది లావణ్య. "నువ్వు చెప్పినట్టే అతడు వింటున్నాడు. కావాలంటే రాజ్ తరుణ్‌ను వదిలేయడం కోసం నీ కాళ్లు పట్టుకోవడానికి కూడా సిద్ధమే" అని ఫోన్లో తెలిపింది. అయినా ఆమె వినకపోవడంతో నీలాంటి అమ్మాయిలు కెరీర్‌లో ఎదగలేరు అంటూ వాదనకు దిగింది. ఈ ఆడియో సంభాషణను లావణ్య స్వయంగా బయటపెట్టింది. రాజ్ తరుణ్, మాల్వీ మల్హోత్రా కలిసి 'తిరగబడరాసామీ' అనే మూవీలో నటించారు. ఏవీఎస్ రవికుమార్ చౌదరీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాలేదు. లావణ్య కేసు తర్వాత మాల్వీ మల్హోత్రా పేరు మారుమోగిపోతోంది. అసలు ఈ అమ్మాయి ఎవరు అని నెటిజన్లు సెర్చ్ చేయడం మొదలుపెట్టారు. 2017లో హిందీ బుల్లితెరపై ప్రచారమయిన 'ఉడాన్' అనే సీరియల్‌తో యాక్టింగ్ కెరీర్‌లో ప్రారంభించింది మాల్వీ. ఆ తర్వాత 'హోటల్ మిలాన్' అనే మూవీతో వెండితెరపై అడుగుపెట్టింది. మలయాళంలో విడుదలయిన 'అభ్యూహం'లో కూడా హీరోయిన్‌గా నటించింది. ఇప్పుడు 'తిరగబడరసామీ'తో తెలుగులో డెబ్యూ చేయనుంది. అయితే రాజ్ తరుణ్‌తో అఫైర్ అంటూ ఇంత పెద్ద కాంట్రవర్సీ జరుగుతున్నా దీనిపై స్పందించడానికి మాల్వీ మల్హోత్రా ముందుకు రాలేదు. రాజ్ తరుణ్ మాత్రం.. మాల్వీతో అఫైర్ అనే వార్తలను ఖండిస్తున్నాడు.




# సమస్య వస్తే ఆయన్నే పిలుస్తా

వెటరన్ నటుల లిస్ట్‌లో చేరిపోయినా టబును ఇప్పటికీ తెలుగువాళ్లు ఆరాధిస్తుంటారు. టాలీవుడ్‌లో టాప్‌హీరోల సరసన నటించిన ఈ భామ తాజాగా 'ఆరోం మే కహా దమ్ థా' సినిమాలో అజయ్ దేవ్‌గణ్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో అజయ్ దేవ్‌గణ్ గురించి టబు చేసిన కామెంట్లు వైరల్ అవుతున్నాయి. 'అజయ్‌ని నేను చాలా గౌరవిస్తా. నాకు చిత్ర నిర్మాతలతో ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు నా తరపున మాట్లాడటానికి అతణ్ని పిలుస్తాను. ఆయన కూడా నాతో అన్ని విషయాలను షేర్ చేసుకుంటారు. అంతేకాదు నాతో కలిసి పనిచేయడానికి ఎప్పుడూ రెడీగా ఉంటారు. మేము ఎంత క్లోజ్‌గా ఉన్నప్పటికీ నా నిర్ణయాలలో ఎప్పుడూ జోక్యం చేసుకోరు. ఒకరిని ప్రభావితం చేయడానికి అజయ్ ప్రయత్నించరు. ఆయన ప్రతి ఒక్కరినీ గౌరవిస్తారు. ఇక, అజయ్ నా సోదరుడికి చిన్ననాటి స్నేహితుడు. సినిమాల్లోకి రాకముందే అజయ్ నాకు తెలుసు. ఆయన పెండ్లయ్యాక కూడా మా స్నేహంలో ఎలాంటి మార్పూ రాలేదు. సినిమాలంటే అజయ్‌కు చాలా ఇష్టం. అయితే, ఆయన దర్శకుడు కావాలని అనుకున్నారు' అని చెప్పుకొచ్చింది సీనియర్ హీరోయిన్ టబు.





# మేం హాస్పిటల్‌కి వెళ్లం

గత నెల 23న సోనాక్షి సిన్హా, జహీర్ ఇక్బాల్ వివాహబంధంతో ఒకటైన విషయం తెలిసిందే. వైవాహిక జీవితం కొనసాగిస్తూనే తన తాజా సినిమా ప్రమోషన్‌లో ఇటీవలే పాల్గొన్నది సోనాక్షి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇంటర్వ్యూలో పెళ్లి తర్వాత తన జీవితంలో వచ్చిన మార్పుల గురించీ, అలాగే తనపై వినిపిస్తున్న రూమర్ల గురించీ స్పందించింది సోనాక్షి. 'పెళ్లికి ముందు ఎంత ఆనందంగా ఉండేదాన్నో.. ఇప్పుడు కూడా అంతే ఆనందంగా ఉన్నాను. ప్రతి నిమిషాన్నీ ఆస్వాదిస్తున్నాను. జీవితం ఇంతకంటే గొప్పగా , అందంగా ఉండదేమో. మళ్లీ నా కెరీర్ మొదలుపెట్టేశాను. అయితే పెళ్లి తర్వాత ఓ గట్టి నిర్ణయం మాత్రం తీసుకున్నాం. అదేంటంటే.. ఇకపై మేం హాస్పిటల్‌కు వెళ్లం. నా తండ్రి శత్రుఘ్నసిన్హా ఇటీవలే జ్వరం కారణంగా హాస్పటల్‌లో చేరారు. ఆయన్ను చూడటానికి మేం వెళ్లాం. అంతే.. నేను ప్రెగ్నంట్ అంటూ పిచ్చి రాతలు రాశారు. హాస్పిటల్‌కి వెళ్తే అందుకే వెళ్తామా? అదొక్కటే ఆలోచనగా ఎందుకు బతుకుతున్నారు?' అంటూ భావోద్వేగానికి లోనయ్యింది సోనాక్షి.



# గేమ్‌చేంజర్‌ని ముగించేశాడా?

రెండుమూడేళ్లుగా 'గేమ్‌చేంజర్' సినిమాకే అంకితం అయిపోయారు రామ్‌చరణ్. శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఆయన తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్న విషయం తెలిసిందే. తండ్రి పాత్ర పేరు అప్పన్న కాగా, కొడుకు పాత్ర పేరు రామ్‌నందన్ అని తెలుస్తున్నది. అప్పన్న పాత్ర పొలిటికల్ నేపథ్యంలో సాగితే, కొడుకు రామ్‌నందన్ పాత్ర లా అండ్ ఆర్డర్ నేపథ్యంలో సాగుతుందని సమాచారం. ఈ రెండు పాత్రలకూ జోడీలుగా అంజలి, కైరా అద్వానీ నటిస్తున్నారు. ఇదిలావుంటే ఈ సినిమాకోసం చాలాకాలంగా ఒకే లుక్‌ని మెయింటెన్ చేస్తూ వచ్చారు రామ్‌చరణ్. ఎట్టకేలకు ఈ శనివారంతో 'గేమ్‌చేంజర్' సినిమాకు సంబంధించిన రామ్‌చరణ్ వర్క్ కంప్లీట్ అయ్యిందని విశ్వసనీయ సమాచారం. ఇక 'గేమ్‌చేంజర్' లొకేషన్‌కి గుడ్‌బై చెప్పేసి, బుచ్చిబాబు సాన సినిమాపై దృష్టి సారించనున్నారు రామ్‌చరణ్. క్రీడా నేపథ్యంలో సాగే ఈ సినిమాకోసం ఆయన మేకోవర్ అవ్వాల్సివుంది. దాంతో ఆయన కొత్తలుక్‌లోకి రానున్నారు. జాన్వీ కపూర్ ఇందులో కథానాయికగా నటించనున్న విషయం తెలిసిందే.

# మిస్టర్ బచ్చన్ మ్యూజిక్ హంగామా..

రవితేజ కథానాయకుడిగా రూపొందుతోన్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ బచ్చన్'. హరీశ్‌శంకర్ దర్శకుడు. టీజీ విశ్వప్రసాద్ నిర్మాత. ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజిక్ ప్రమోషన్స్‌ని మేకర్స్ మొదలుపెట్టారు. ఫస్ట్ సింగిల్ 'సితార్'సాంగ్ ఈ నెల 8న విడుదల కానుంది. మిక్కీ జె.మేయర్ స్వరపరిచిన ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. హరీశ్‌శంకర్, రవితేజ కలయికలో వచ్చిన 'మిరపకాయ్' సినిమాలో పాటలు కూడా అప్పట్లో శ్రోతల్ని బాగా అలరించాయి. ఆ కోవలోనే 'మిస్టర్ బచ్చన్' ఆల్బమ్ కూడా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: అయనంక బోస్, సహనిర్మాత: వివేక్ కూచిభొట్ల, సమర్పణ: పనోరమా స్టూడియోస్ అండ్ టి.సీరిస్, నిర్మాణం: పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com